తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
10 ఆగష్టు 2025
పేజీలు : 8

## ఆనందోత్సవాలతో రక్షాబంధన్



వార్తా లోపలి పేజీలో

నగరాల్లో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అక్క చెల్లెల్లు అన్నదమ్ముల ఆత్మీయ బంధానికి ప్రతీకగా ఆయన ఈ పండుగను అత్యంత ప్రేమానురాగాలతో జరుపుకున్నారు. దూర ప్రాంతాల్లో ఉంటున్న వారు ఈసారి తమ పుట్టింటికి వెళ్లి రాఖీలను కట్టారు వెళ్లలేని వాళ్ళు సెల్ఫోన్ ద్వారా ఒకరినొకరు అభినందించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

### పట్టణాలు పల్లెల్లో పండగ సందడి

### ఘనంగా రక్షాబంధన్

## దొంగ సొత్తు కొనుగోలు చేసిన ఇద్దరు అరెస్ట్ : బంగారం ఆభరణాలు స్వాధీనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 (జనంసాక్షి):** జాతీయ రహదారులపై దోపిడీలు, గ్రామాల్లో ఇళ్ల దొంగతనాలకు పాల్పడిన పార్థి గ్యాంగ్‌లో ప్రధాన నిందితుడు భాస్కర్ బాపూరావు చవాన్ ఎ2 ను గాంధారి పోలీసులు2025 ఆగస్టు 7న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణలో, అతను దొంగ సొత్తును మహారాష్ట్రకు చెందిన బీరదర్ అభిషేక్, ఇర్ఫాన్ నూర్ ఖాన్‌లకు అమ్మినట్లు బయటపడింది. దొంగ సొత్తు అని తెలిసి కూడా కొనుగోలు చేసిన ఈ ఇద్దరిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 8 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈ ఇద్దరినీ రిమాండ్‌కు తరలించారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ దొంగ సొత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయరాదని. ఎవరికైనా ఇలాంటి సొత్తు అందినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని. లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కేసు ఛేదనలో భాగమైన సదాశివ నగర్ సిఐ బి. సంతోష్ కుమార్, సిసిఎస్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ బి. ఆంజనేయులు, సిసిఎస్ ఎస్ఐ ఉస్మాన్, సిసిఎస్ సిబ్బంది, స్థానిక పోలీసులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## కావాలనే మాతో మాట్లాడించారు

# రుద్రంగి రైతులు

### వీడియోలు తీసి దుష్ప్రచారం చేయడం సరికాదు

### రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విప్ సహకారంతో మేము ఎరువులు తీసుకున్నాం

### రుద్రంగి మండల రైతులు



**రుద్రంగి ఆగస్టు 9 (జనంసాక్షి)** యూరియా కోసం మేము దుకాణానికి వెళ్తే కొందరు వ్యక్తులు వచ్చి మాతో బలవంతంగా మాట్లాడించి.. వీడియో తీశారు ఎరువుల కొరత ఉందని, మిగతా విషయాలు చెప్పాలని ఒత్తిడి చేశారు.. అవే వీడియోలు టీవీ ఛానెల్ లో ప్రసారం చేశారు.. ఇక్కడ మాకు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేదు.. రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సాగులో ఎలాంటి ఇబ్బందులు రాకుంట చూసుకుంటున్నారు. మాతో కావాలని మాట్లాడించి దుష్ప్రచారం చేయడం సరికాదంటూ...పలువురు రైతులు రుద్రంగిలో శనివారం తెలిపారు. రుద్రంగిలో ఎరువుల కొరత ఉందని గంటల తరబడి రైతులు వాటికోసం వేచి చూసి ఇబ్బంది పడుతున్నారని ఓ టీవీ ఛానల్ లో పలువురు రైతులు తమ అభిప్రాయాన్ని చెప్పినట్లు శుక్రవారం రాత్రి ప్రసారాలు చేశారు. కావాలనే ఓ మీడియా సంస్థ రైతులతో బలవంతంగా మాట్లాడించి, వాటిని ప్రసారం చేసింది ఆ రైతులే శనివారం మీడియా ఎదుటకు వచ్చి తమతో కావాలనే మాట్లాడించారని స్పష్టం చేశారు. ఎరువుల కొరత ఉందని కావాలనే టి న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలో దుష్ప్రచారం చేయడం సరికాదని పేర్కొన్నారు. జిల్లాలో సాగుకు అనుగుణంగా అందుబాటులో యూరియా నిలువలు ఉంచామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. కావున రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు. సూచించారు. రుద్రంగి మండలంలో ఎరువుల కొరత లేదని, రైతులు సంయమనం పాటించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ అస్పత్రులపై

# నమ్మకం పెంచండి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 09 (జనం సాక్షి)** :నిజామాబాద్ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. శనివారం ఆయన డిచ్పల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసెప్షన్ సెంటర్, ఇన్ పేషంట్, ఫిమేల్, జనరల్ వార్డులు, ల్యాబ్ తదితర విభాగాల పనితీరు పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ప్రతి రోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు, స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు. రౌండ్ ది క్లాక్ ఆసుపత్రులలో అన్ని సమయాలలో వైద్యులు, సిబ్బంది విధుల్లో ఉండాలని ఆదేశించారు. ప్రతీ నెల రెండవ శనివారం ప్రత్యేకంగా నిర్వహించే ఆరోగ్యశ్రీ శిబిరానికి అన్ని విభాగాల స్పెషలిస్టు డాక్టర్లు హాజరయ్యేలా చూడాలని, పీ హెచ్ సీ లు, సీ హెచ్ సీల పనితీరును ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ డిచ్పల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి తహసీల్దార్ సతీష్ రెడ్డిని ఆరా తీశారు. త్వరితగతిన అర్జీలు పరిష్కరించాలని సూచించారు.

## రెండు దశాబ్దాల కల నెరవేరేనా?

### హైకోర్టు ఆదేశం ప్రభుత్వం అమలు చేసేనా?

### ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని 653 మంది ఉపాధ్యాయులకు మేలు జరిగేనా?




**కామారెడ్డి జిల్లా ప్రతినిది ఆగస్టు 9 (జనం సాక్షి)** డీఎస్సీ 2003 నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులు పాత పెన్షన్ కి అర్హులేనని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో శనివారం వశిష్ట డిగ్రీ కళాశాలలో డీఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కొక్కుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. 2003 నోటిఫికేషన్ ద్వారా నియామకమైన ఉపాద్యాయులు పాత పెన్షన్ పథకానికి అర్హులేనని వారికి పాత పెన్షన్ పథకాన్ని అమలుచేయాలని ఇటీవల తెలంగాణ హై కోర్ట్ జడ్జిమెంట్ జారీ చేసిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2003 డీఎస్సీ ఉపాద్యాయుల నియామకం కోసం అప్పటి ప్రభుత్వం నవంబర్ 13, 2003 న నోటిఫికేషన్ జారీ చేసిందని. ఏప్రిల్ 2004 లో రాత పరీక్షలు నిర్వహించి,

మిగతా 7లో

# ఘనంగా యజ్ఞోపవీతధారణ



**యైటీంక్లయిన్ కాలని ఆగస్టు 09 (జనంసాక్షి) :** పట్టణములో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నూలు (జంజీరాల) కార్తీక పౌర్ణమి సందర్భంగా హనుమాన్ దేవాలయంలో సౌమిత్రి సుమంతాచార్యులచే శనివారం యజ్ఞోపవీతధారణ నిర్వహించటం జరిగినది. ప్రతియేడు రాఖీపౌర్ణమి రోజున ఈ యజో&క్షపవీతధారణ నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం పట్టణ అధ్యక్షులు దేవనపల్లి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మ శ్రీనివాస్, వ్యవస్థాపక అధ్యక్షులు బండారి రాయమల్లు, సంఘ నాయకులు జీ. ప్రభాకర్, దుబ్బ కుమారస్వామి, కూరపాటి ఓదెలు, బైరి రాజేశం, దిడ్డి లక్ష్మణమూర్తి, మంతు బిక్షపతి, సత్యనారాయణ, మెరుగు రాజేశం, ఇరువంటి రవి, బుర్ల ప్రభాకర్, రాంమోహన్, విట్టల్, బడుగు చంద్రయ్య, మల్లేష్ కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 09 (జనంసాక్షి) :** పట్టణములో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం తెలంగాణ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ....యూత్ కాంగ్రెస్ 1960 సంవత్సరంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేతుల మీదుగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ జరిగింద న్నారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్య పాత్ర వహించి అనేక పోరాటాలు చేసిన చరిత్ర యూత్ కాంగ్రెసేదనని, యూత్ కాంగ్రెస్ ముఖ్యంగా నేటి యువత సేవ భావం కలిగి వుండాలని, సమాజ పట్ల సంపూర్ణ అవగాహనతో మంచి నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరంతరం ప్రజలకు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు ఎం. రాజిరెడ్డి జీ. రాజేష్, జె.దామోదర్‌రావు, ఇరికి మహేష్, తిరుపతిరెడ్డి, సాగర్‌కుమార్, మార్క రాజు, దావ్యనపల్లి చక్రపాణి, సారయ్యానాయక్, ప్రశాంత్, ఇరికి రాజేశ్వరి, శంకర్, నవీన్, కుమార్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం విద్యుత్ సేవలందిస్తాం డైరెక్టర్ అంజిరెడ్డి



**ముస్తాబాద్ ఆగస్టు 9 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలో వ్యవ సాయ బోరు బావుల దగ్గేర ఓల్టేజ్ సమస్యలు ఉంటే నేరుగా నా వద్దకు తీసుకొచ్చి ఇన్ని సమస్యలు పరిష్కరించుకోవాలని అన్న రు, ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు నిరంతరం విద్యుత్ సేవలు అందించడం కోసం కృషి చేస్తుంది విద్యుత్ సహకార సంఘం, ఒక్క ట్రాన్స్ఫార్మ్ మీద 15 మొట్లాలు మాత్రమే అనుమతి ఉంటుంది, అధికంగా మోటర్ బిగిస్తే లోడ్ ఎక్కువై మూటలు కాలిపోయే అవకాశం ఉంటుంది, రైతులు దీని దృష్టిలో పెట్టుకొని సిబ్బందికి, అధికారులకు సహకరించాలని కోరారు,



# అమ్మా దయ ఉంటే అన్ని ఉన్నటే

## అమ్మావారి నామ స్మరణతో మారుమ్రోగిన..శివాలయం

**రాయికల్ ఆగస్టు9 (జనం సాక్షి):**రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామ ములో గల శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భముగా.. సాయంకాలం గ్రామములో గల మహిళ అందరు ఆల యములో ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రీలలితదేవి పారాయణ క్రమమును అలయ పూజారి గురులింగు మఠం విక్రమ్ ఆధ్వర్యములో పారాయణ కార్యక్రమము రెండు సంవత్సరాలు పూర్తిచేసుకుని మూడవ సంవత్సరం లోనికి అడుగిడన వేళ కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు..రాత్రి సమయంలో శ్రావణ మాసం నిత్య భజన కార్యక్రమము లో భాగంగా వరాలక్ష్మీదేవి శ్రావణ శు క్రవారం ను పురస్కరించి హనుమాన్ భజనమండలి వారి ఆధ్వర్యంలో అమ్మా వారి పాటలతో శివాలయం మారు మ్రోగినది అని భజనమండలి అధ్యక్ష, కార్యదర్శి చిట్యాల భూమయ్య, నామని లక్ష్మీనర్సయ్య తెలిపినారు....ఇట్టి కార్యక్ర మము లో హనుమాన్ భజనమండలి అధ్యక్షులు చిట్యాల భూమయ్య, ప్రధాన కార్యదర్శి నామని లక్ష్మీ నర్సయ్య భజనమండలి సభ్యులు, మిట్టపల్లి దామోదర్, అనుమల్ల మల్లేశం, వేముల వెంకటయ్య, బండారు ముత్తయ్య, బొమ్మకంటి సురేష్, ఉరుమడ్ల వాసు,ఎంబారి మల్లేశం, ఎల్లశ్వరం అశోక్, ఎండపల్లి శేఖర్, పొలాస ప్రభాకర్, సాగి వినోద్ రావు, వేణురావు,కొప్పుల గం గారెడ్డి మరియ మాతలు ఎక్కువ సంఖ్య లో పాల్గొన్నారు ఉప్పుమడుగు, అయో ధ్య గ్రామ ములకు సంబంధించిన భజనమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మండల కోఆప్షన్ సభ్యులు సాధుల్ పాపకు రాఖీ కట్టిన పుల్లూరి భవిత



**ముస్తాబాద్ ఆగస్టు 9 (జనం సాక్షి)** :ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో .అన్నా చెల్లెళ్ల అనుబం ధానికి, అక్క తమ్ముళ్ల అనురాగానికి ప్రతిక ఈ రాఖీ పండుగ. సం దర్భంగా మైనార్టీ నాయకులు మాజీ మండల కోప్షన్ సభ్యులు షాదుల్ పాప కు రాఖీ కట్టిన మాజీ వార్డు సభ్యురాలు పుల్లూరి భవిత

## రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన డైరెక్టర్అంజిరెడ్డి



**ముస్తాబాద్ ఆగస్టు 9 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండల ప్రజలకు రాఖీ పౌర్ణమి అన్నదమ్ముల అక్కచెల్లెళ్ల అనుబంధం ఇక్కనో స్థిరపడి , పుట్టిన గ్రామానికి వచ్చి పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుని సంబరాలు జరుపు కున్నారు , అశ్విత హితస్వి రెడ్డి, హిమాంశ రెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు,

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని చాకలి ఐలమ్మ చౌక్ ఏరియాలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఇల్లందుల బాపు ను శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గౌడ్స్ వాడ లో ఇటీవల శస్త్ర చికిత్స జరిగి వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న తాటి భూదేవి ని పరామర్శించిన పుట్ట మధు ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం వితరణ



**సుల్తానాబాద్,ఆగస్టు 09 (జనంసాక్షి) :** మండ లంలోని రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన బుర్ర మల్లయ్య గౌడ్ అనారోగ్య ంతో మృతిచెందగా మృతు ని కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించారు. శనివారం గర్రెపల్లి మాజీ సర్పంచ్ సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే విజయరమణారావుకు రాఖీ కట్టిన పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప



**ఎలిగేడు,ఆగస్టు 09 (జనంసాక్షి) :** రాఖి పౌర్ణమిని పురస్కరిం చుకొని శనివారం పెద్ద పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప సురేందర్ పెద్ద పల్లి ఎమ్మెల్యే విజయ ర మణారావు నివాసం అయిన శివపల్లి లో రాఖి కట్టారు. ఈ సందర్భంగా ఈర్ల రూపను ఎమ్మెల్యే విజయ రమణారావు మనస్ఫూర్తిగా ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఆనందాలతో ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్ర మంలో ఈర్ల సురేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్.. కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో 65వ జాతీయ యువజన కాంగ్రెస్ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గల జెండా గద్దె పై యూత్ కాంగ్రెస్ జెండాను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెబల్ రాజ్ కుమార్ ఆవిష్కరణ చేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ వెన్నుముక లాంటిదని అన్నారు. మండలంలో యువజన కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ సమన్వయంతో ముందు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమి తులైన సయ్యద్ అన్వర్ ను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫీక్ తో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయి పురస్కారం

**రాజన్న సిరిసిల్ల బ్యూరో , ఆగస్టు 9 (జనంసాక్షి)** బ్యూరో ఆఫ్ స్టాండర్డ్స్ వా రు నిర్వహించిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు డి. సౌరబ్, ఎం మధురి మ రాష్ట్ర స్థాయి పురస్కారాలు పొందారు. రాష్ట్రస్థాయిలో కేంద్రీ య విద్యాలయ విద్యార్థులతో పాటు పోటీపడి విజయం సాధించిన విద్యా ర్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చకినాల శ్రీనివాస్ ప్రత్యేక ంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక గుర్తింపును తీసు కొచ్చిన విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావదినోత్సవ వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, మంథని పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షులు పెంటరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ దగ్గర లో గల యూత్ కాంగ్రెస్ జెండాను మంత్రి నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి చీమల సందీప్ ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. యువజన కాంగ్రెస్ 1960లో స్థాపించబడిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య యువజన విభాగం, యూత్ కాంగ్రెస్ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగినటువంటి విభాగం యూత్ కాంగ్రెస్ అని తెలిపారు. యూత్ కాంగ్రెస్ ద్వారా రాజకీయ ఓనమాలు నేర్చి అనేకమంది దేశవ్యాప్తంగా ప్రముఖంగా రాజకీయాల్లో ఉన్నారని తెలిపారు. యువత రాజకీయంగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ మంచి ప్లాట్ ఫామ్ అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో మేకలు, గొర్రెలు మృతి



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఖాన్ సాయిపేటలో శనివారం ఉదయం పడిన పిడుగుపాటుకు అన్న ఎల్లయ్యకు చెందిన మేకలు గొర్రెలు పెద్ద మొత్తంలో మృతి చెందాయి. ప్రభుత్వం తమకు నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని ఈ సందర్భంగా ఎల్లయ్య కోరారు.

## చత్తీస్గఢ్ ఎస్పి ముందు లొంగిపోయిన కేంద్ర కమిటీ కామ్రేడ్ బత్తుల గాంబాలు



**కథలాపూర్, ఆగస్టు 9(జనంసాక్షి )**కథలాపూర్ మండలంలోని అన్న గారైన బత్తుల రాజం సిరికొండ గ్రామాని కి చెందిన సుమారుగా నాలుగు దశాబ్దాలకు పైగా దండకారణ్యంలో ఉద్యమం చేసి తన అనారోగ్యం కారణంగా చతిస్గడ్ రాష్ట్రం కాంకేర్ జిల్లా ఎస్పీ ముందు లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యురాలు నార్త్ బాస్టర్ డివిజన్ ఇన్చార్జి కామ్రేడ్ భత్తుల గాంబాలు/ పశువుల వసంత/ మమతక్క / శాంతక్క 4 నెలల క్రితం తన స్వగ్రామం వచ్చి నాలుగు దశాబ్దాల తర్వాత రాఖీ పౌర్ణమి రోజున తన అన్న బత్తుల రాజం సిరికొండ గ్రామమైన అన్నయ్యకు రాఖీ కట్టడం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలియజేశారు.

## పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టిన బిజెపి నాయకులు




**మంథని,ఆగస్టు 9 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలాధ్యక్షుడు కొయ్యడ సతీష్ ఆధ్వర్యంలో శనివారం రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి "మీరు మాకు రక్ష, మేము మీకు రక్ష, మనమందరం దేశానికి రక్ష" నినాదాలతో దేశభక్తి స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు మచ్చగిరి రాము, మల్లారపు అరుణ్ కుమార్, కొమ్ము శ్రీనివాస్, మోర ప్రశాంత్, జంగపల్లి సారయ్య, కాంపల్లి శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియా



**ఆగస్టు 9(జనంసాక్షి )**రక్షాబంధన్ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కామారెడ్డి తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియా,ఈ హైదరాబాద్ లోని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో రక్షాబంధన్ పండుగ సందర్భంగా ఇందు ప్రియ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టారు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,రాఖీ పండగ అన్నా చెల్లెళ్ల, అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతికగా రాఖీ పండుగ నిలుస్తుంది అని తెలిపారు. ఆడపడుచులు తమ సోదరులకు రాఖీ కట్టి మేము మీకు రక్ష మాకు మీరు రక్షా అనే నినాదాన్ని చాటుతారని అలాగే తెలంగాణ ఆడపడుచులకు రాఖీ పండగ శుభాకాంక్షలు అని తెలిపారు. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**నిజంసాగర్ఆగస్టు9 (జనం సాక్షి)**నిజం సాగర్ మండలంలోని అన్ని గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. ఉదయం నుండి ఆడపడుచులు ముస్తాబై తమ తోటబుట్టువులైన అన్నదమ్ములకు రాఖీలను కట్టి కలకాలం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దీవిం చారు. మరికొందరు దూర ప్రాంతాల నుండి మెట్టినిల్లు నుండి పుట్టింటికి చేరుకొా నీ అన్నదమ్ములకు రాఖీలను కట్టి మిఠాయిలు తినిపించి తమ ప్రేమను చాటుకున్నారు. నూతన ఒరవడితో రాఖీలలో తమ అన్నదమ్ముల ఫోటోలను అచ్చు వేయించి వారి ప్రేమను చాటారు.

# చెట్టుకు రక్షాబంధన



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 (జనం సాక్షి )**కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని 12 వ వార్డు దేవునిపల్లి లోని విద్యుత్ నగర్ కాలనిలో లెక్చరర్ శేషారావు వినూత్నంగా చెట్టుకు యజ్ఞో పవితం వేసి వృక్ష రక్షమం అంటూ మంత్రోచ్చారణ చేసినీకు నేను,నాకు నీవే కాదు మనందరికీ చివరకు దేశానికి కూడా ప్రకృతిరక్ష,కనుక ప్రకృతిని రక్షించేచెట్లను ప్రేమిద్దాం,పెంచుదాం, రక్షిద్దాంఅనే స్పృహను కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహి ంచారు. కాలనీ వాసులు ఉమారాణి,సుష్మ, హరిత, సూచరిత, శారదా, రమ్య, సావిత్రి, లడ్డు,,గంగయ్య,సంఘమేశ్వర్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్వర్‌ను సన్మానించిన యూత్ కాంగ్రెస్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా నియమితులైన సయ్యద్ అన్వర్ ను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత, మండల పార్టీ అధ్యక్షులు అన్వర్ మాట్లాడుతూ.. యూత్ కాంగ్రెస్ నాయకులకు పార్టీ పరంగా అండగా ఉంటామని, ఎలాంటి ఆపద, అవసరం వచ్చిన తనను సంప్రదించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అబ్దుల్ రఫిక్, దాసరి గట్టయ్య తో పాటు పెద్ద సంఖ్యలో యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయంలో రాఖీ పండుగ రక్షా బంధన్



**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 09 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 జీఎం కార్యాలయంలో రాఖీ పండుగ రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్జీ2 ఏరియా జిఎం చాంబర్ నందు కార్యాలయంలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు ఏరియా జీఎంకి బండి వెంకటయ్యకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమి కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ఇది సోదర సోదరీల మమత, పరస్పర విశ్వాసం, రక్షణ బంధానికి ప్రతీక. ఇలాంటి పండుగలు కుటుంబ ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని జీఎం అన్నారు. ఈ కార్యక్రమములో అఫిషియేటింగ్ ఎస్ఓటుజీఎం ఎస్.సంతోష్ కుమార్, డీజీఎం (ఐఇడీ) మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

## బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా,రాఖీ పౌర్ణమి వేడుకలు



**సుల్తానాబాద్,ఆగస్టు 09 (జనం సాక్షి) :** రాఖీ పౌర్ణమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం ఘన ంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మహిళా సోదరీమణులు, ముస్లిం సోదరీమణులు రక్షాబంధన్ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా నాయ కులకు కార్యకర్తలకు రాఖీలు కట్టి విజయవంతం చేశారు, ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి,నల్ల మనోహర్ రెడ్డి, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ పల్లె సదానందం, సౌదరి మహేందర్ , జంగా చక్రధర్ రెడ్డి ఎల్లంపల్లి శ్రీనివాసరావు, మౌటం నర్సింగ్, అక్క పెల్లి క్రాంతి కుమా ర్,శ్రీనివాస్ గౌడ్ కామ మహేందర్ , రేవెల్లిసందీప్ , భూషణ వేణి మనోహర్ , గుర్రాల హరీష్ దాసరివెంకటకృష్ణపెరిక సతీష్,మహిళా సోదరమణులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఇంటింటా రక్షాబంధన్ వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** అన్న చెల్లెలు అక్క తమ్ముడు అనుబంధానికి ప్రత్యేక అయిన రాఖీ పండుగను మంథని నియోజక వర్గ వ్యాప్తంగా పలు రాజకీయ పార్టీల నాయకులతో పాటు ఇంటింటా వారు వారి కుటుంబ సభ్యులు ఘనంగా సంతోషంగా జరుపుకున్నారు. మంథని నియోజకవర్గ మహిళలు, సోదరీమణులు సోదరసంబంధాల పావిత్ర్యాన్ని ప్రతిబింబించే ఈ వేడుకను ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. కాగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు కి మంత్రి శ్రీధర్ బాబు పిఏ ఆకుల చంద్రశేఖర్ సతీమణితో పాటు వారి పిల్లలు, మహిళా కాంగ్రెస్ నాయకులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ఆయురారోగ్యాలు, సుభిక్షం, విజయాలు కలగాలని ఆకాంక్షించారు.

# కంటేనర్ ఢీకొని యువకుడు మృతి

## తీవ్ర గాయాలపాలైన మరో వ్యక్తి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 09 (జనం సాక్షి)** :రాఖీ పండుగ ఓ కుటుంబంలో చీకటి మిగిల్చింది. రాఖీ పండుగ అంటేనే తన సోదరుడికి ఏమీ కావద్దని, తాను రక్షణగా నిలుస్తానని కట్టే దారమే రక్షా బంధనం. అలాంటి రాఖీ పండుగ నాడు సోదరి ఇంటికి వచ్చి సోదరితో రాఖీ కట్టించుకుని తన ఇంటికి తిరుగు ప్రయాణమైన తమ్ముడిని కంటైనర్ రూపంలో వచ్చిన మృత్యువు కబలించింది. పండగ నాడు అ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. నిర్మల్ జిల్లా బాసర కు చెందిన సాయి బబ్లూ (21) మరో యువకుడి తో కలిసి బైక్ పై బాసర్ వెలుతుండగా నవీపేట్ మండలం జగ్గారావు ఫారం వద్ద కంటైనర్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో బబ్లూ అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. సాయి బబ్లూ సోదరి నిజామాబాద్ నగరంలోని ఖిల్లా రోడ్డులో అత్తారింటిలో ఉండగా అక్క చేత రాఖీ పండుగ ఉన్నందున రాఖీ కట్టించుకునేందుకు బాసర్ నుంచి శనివారం ఉదయం వచ్చాడు. అక్కతో రాఖీ కట్టించుకుని బైక్ పై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సోదరుడు చనిపోయిన విషయం తెలిసి అక్క తో పాటు వారి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. సాయిబబ్లూ స్థానిక దేవాలయంలో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు తెలిసింది.

# రోటరీ ఆధ్వర్యంలో బాలసదన్‌లో రక్షాబంధన్ కార్యక్రమం

## సామాజిక సేవకు ముందుకు రావాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 (జనం సాక్షి)**ఈ రోజు రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో బాలసదన్ లో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ ఎం.స్వరూప రాణి,,రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి, మాట్లాడుతూ రక్షాబంధన్ కార్యక్రమం ఒకరికి ఒకరు రక్ష గా ఉండాలని అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తోటి వారి పట్ల మానవతా దృక్పథాన్ని కలిగి ఉండాలని అన్నారు.సిడీపీఓ ఎం స్వరూపారాణి మాట్లాడుతూ బాలసదన్ లో రోటరీ క్లబ్ వారు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు సంతోషంగా ఉందని,రక్షాబంధన్ కార్యక్రమం మన దేశంలో ఆడపడుచుల పండగగా రక్షాబంధన్ ను పిలుచుకుంటారని తెలియజేశారు.ఈ సందర్భంగా చిన్నారులకు పరీక్ష అట్టలను, కంపాక్స్ బాక్స్ మరియు పరీక్ష కిట్టు ను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు శంకర్,ట్రెజరర్ రమణ కుమార్ రోటరీ మెంబర్స్ బాలరాజు, ధనుంజయ్,నాగభూషణం,దత్తాద్రి రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,బాలసదన్ సూపరిండెంట్ సంగమేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ధర్నాను విజయవంతం చేయండి




**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 09 (జనం సాక్షి)** :తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పై పార్లమెంట్లో చట్టం చేయాలని. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిన తీర్మానాన్ని, ఆర్డినెన్స్ ను వెంటనే ఆమోదించి అమలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 11న ధర్నా నిర్వహించాలని పార్టీ జిల్లా కమిటీలో నిర్ణయించినట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి బిజెపికి చెందిన శాసనసభ్యులు బిల్లును ఆమోదించింది కేంద్రానికి పంపిన తర్వాత ముస్లింలకు ప్రయోజనం చేకూర్చటానికి బీసీ రిజర్వేషన్లు అమలుకు రాష్ట్రం పూనుకున్నదన్న సాకుతో 42 శాతం రిజర్వేషన్లు అమలు జరపకుండా అడ్డం పడుతున్నారని ఇది పూర్తిగా పక్షపాత ధోరణిని తెలియజేస్తోందని విమర్శించారు. బిజెపి తన వైఖరిని మార్చుకొని బలహీన వర్గాల వారందరికీ న్యాయం జరగటానికి విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు జరపటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధపడితే, దాన్ని అడ్డుకోవడం బీజేపీ వారి ఆలోచనా ధోరణిని తెలియజేస్తుందని అన్నారు. గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలలో బిజెపి పాలిత ప్రాంతాలలో మైనార్టీలకు రిజర్వేషన్లను అమలు జరుపుతున్నప్పటికీ తెలంగాణలో రాజకీయ దురుద్దేశంతో అడ్డుకోవడం సరైనది కాదని. కాంగ్రెస్ పార్టీ కూడా ఏకపక్షంగా ఒంటరిగా పోరాడటం కన్నా అఖిలపక్షాలను కలుపుకొని కేంద్రం పైన ఒత్తిడి తేవడానికి పోరాటాన్ని చేయాలని సూచించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం చెందినందున ప్రజలు అనేక ఇబ్బందులను పడుతున్నారని సమస్యలను తెలుసుకొని ప్రజలకు పోరాటాలలో కదిలి రావటానికి సిపిఎం పార్టీ వివిధ ప్రాంతాలలో సమావేశాలు నిర్వహించటంతో పాటు సర్వేలను చేయాలని నిర్ణయించిందని ఆయా ప్రాంతాల్లో ప్రజలు పార్టీ కార్యకర్తలకు సహకరించాలని ఆయన కోరారు. ఐక్య పోరాటాల ద్వారా మాత్రమే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, వెంకటేష్, శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు జంగం గంగాధర్, సుజాత, నన్నేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి కళ్యాణ మండపానికి సహకరిస్తా



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 (జనం సాక్షి)**కామారెడ్డి పట్టణ పద్మశాలి సంఘ సభ్యులు ఈరోజు భక్త మార్కండేయ మందిరంలో రాఖీ పూర్ణిమ పండుగను జంజారాల పూర్ణిమ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. అనంతరం కామారెడ్డి శాసనసభలు కాటిపల్లి వెంకటరమణ రెడ్డిని పట్టణ పద్మశాలి సంఘం కుల బాంధవులు శాలువా మెమొంటోతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పట్టణ పద్మశాలి సంఘం పెద్దమనుషుల, విజ్ఞప్తి మేరకు పద్మశాలి కళ్యాణ మండప నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు.అదేవిధంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా పద్మశాలి కుల బాంధవులకు కామారెడ్డి నియోజవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాఖీ పండుగ ఔన్నత్యాన్ని అక్క అన్న చెల్లె తమ్ముడు అనుబంధాన్ని గుర్తుచేసే గొప్ప పండుగ రాఖీ పౌర్ణమని అన్నారు. ఈ సంస్కృతిని నేటి యువతీ యువకులు ఈ ఆచారాన్ని కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి తుమ్మ రమేష్, కోశాధికారి రూమాండ్ల మహేందర్, జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మెర రాజయ్య, జిల్లా కోశాధికారి షబ్బని ధర్మపురి కౌన్సిలర్ అవధూత నరేందర్, ఖ్యాతంసిద్ధిరాములు, గురుదాస్, గోవర్ధన్, ఉపాధ్యక్షులు సామల బాల నరసయ్య,చౌకి హరిదాస్, సబ్బని శంకర్, పడిగే శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు కైరం కొండ రమేష్, చౌకి లక్ష్మీనారాయణ, పద్మశాలి సంఘం నాయకులు వంగ ప్రసాద్, కుర్రి రవి, యువజన సంఘం నాయకులు సురేష్, రాజు మహిళా సంఘం జిల్లా సంఘం నాయకులు పట్టణ పద్మశాలి సంఘం కుల బంధువులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# గుర్తు తెలియని వ్యక్తి..దారుణ హత్య



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 09 (జనం సాక్షి)** :నిజామాబాద్ జిల్లా గుర్తు తెలియని వ్యక్తుల హత్యలు బాగానే జరగుతున్నాయి. రెండు రోజుల క్రితం నగరం లోని రైల్వే క్వార్ట ర్స్ సమీ పంలో ఒక గుర్తు తెలి యని మ హిళ హత్య మరువక ముందే జి ల్లాలో మరో గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన శనివారం ఉదయం ఇందల్వాయి మండలం చంద్రాయన్ పల్లి శివారులో జాతీయ రహదారి పక్కన వెలుగు చూసింది. డిచ్ పల్లి సీఐ కథనం ప్రకారం గుర్తు తెలియని వ్యక్తి తలపై అగంతకులు బండరాయితో మోది హత్య చేశారు. ఈ ఘటన జరిగి మూడు నుంచి నాలుగు రోజులు గడిచి ఉంటుందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. శవం కొద్దిగా కుళ్లిపోయి ఉండి శవం పై నేవీ బ్లూ కలర్ ప్యాంటు, వైట్ బనియన్, వైట్ అండ్ బ్రౌన్ చెక్స్ గల షర్టు, బ్రౌన్ కలర్ బెల్ట్ దీనిపై డాలర్ గుర్తుగల బక్కెలు, ఎడమ కాలికి నల్ల దారం ఉంది ఎవరైనా శవమును గుర్తుపట్టిన యెడల ఇందల్వాయి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు

## ఘనంగా నిర్వహించిన జంధ్యాల పౌర్ణమి వేడుకలు



**సదాశివ నగర్ ఆగస్టు 9( జనం సాక్షి )**సదాశివ నగర్ మండలం పద్మావతి వాడి గ్రామంలో పద్మశాలి సంఘం లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పౌర్ణమి నీ రకరకాల పేర్లు కలవు జంధ్యాల పౌర్ణమి, నూలు పౌర్ణమి, రాఖీ పౌర్ణమి అని వివిధ రకాలుగా పిలుస్తారు. కావున పద్మశాలీలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకుంటారు . ప్రతి సంవత్సరం గాయత్రి మంత్రం జపిస్తూ గాయత్రి (జంజీరం) మెడలో వేసుకుంటారు. పద్మశాలీలకు చాలా పవిత్రమైన పండగ. తదుపరి ప్రసాద వితరణ చేసినారు. ఇట్టి కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సాయిబాబా, మహేందర్, వెంకటస్వామి, గంగాధర్, రాజు ,పెద్ద నరసయ్య, రాజారాం ,లాయర్ తిరుపతి, శ్రీకాంత్, దత్తు ,బాలకిషన్, బలరాం ,రాకేష్, నారాయణ ,కిషన్ కుల సభ్యులు పాల్గొన్నారు.

# రక్షా బంధన్ సందర్బంగా..వృక్షా బంధన్



గోదావరిఖని, జనంసాక్షి:రక్షా బంధన్ సందర్భంగా వేపచెట్టుకు రాఖీ కట్టిన సింగరేణి ఆర్జీ1 ఏరియా జీఎం డి.లలిత్ కుమార్.ఆర్.జి.1 ఏరియా జిఎం కార్యాలయంలో రక్షా బంధన్ సందర్భంగావృక్షా బంధన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిఎం కార్యాలయ ఆవరణలో ఉన్న వేప చెట్టుకు డి.లలిత్‌కుమార్ చేతులమీదుగా రాఖీ కట్టారు.ఆర్.జి.1 ఏరియా జిఎం మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు.ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ అని, చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ అని తెలిపారు.అదే విధంగా రక్షా బంధన్ పండుగను అత్యంత ముఖ్యమైనదిగా భావిస్తున్న మనం మానవ మనుగడకు ప్రాణవాయువు అందిస్తున్న చెట్లను కూడా ప్రతి ఒక్కరు తమ తోబుట్టువులతో సమానంగా భావించాలని, భుమిపై ఉన్నటు వంటి కార్బన్ డై అక్సిడ్‌ను పిల్చుకొని స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను ప్రాణవాయువు అందిస్తున్న చెట్లు మన తోబుట్టువులతో సమానమని అన్నారు.ప్రతి ఒక్కరుకూడా రాఖిలతో సమానంగా చెట్లను నాటి పర్యావరణాన్ని మన ప్రకృతిని కాపాడాలని సూచించారు.దీనిని స్ఫూర్తిగా తీసుకొని రక్షా బంధన్ తో వృక్ష బంధన్ పండుగను జరుపుకోవాలని, ప్రతి ఒక్క కుటుంబం కుడా మన స్వంత ఫ్యామిలి వలే ప్రకృతితో కూడా మమేకం కావాలని జిఎం సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఆంజనేయప్రసాద్, డీజీఎం (ఫారెస్ట్) బానోతు కర్ణ, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి,ఇతర అధికారులు ఆంజనేయులు, వీరారెడ్డి, వేణు, శ్రావణ్‌కుమార్, ఫిరోజ్ ఖాన్, మురళి, మదర్ హ్యూమన్ యూత్ సొసైటీ పిట్టల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమతా సైనికదళ్..సమత ఫౌండేషన్ రక్తదానం

### పేద పిల్లలకు పండ్లు పంపిణీ
### ఘనంగా మార్షల్ దుర్గం నగేష్ జన్మదిన వేడుకలు




గోదావరిఖని, జనంసాక్షి:స్థానిక ఎన్టిపిసికి చెందిన సమతా సైనికదళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని సమతా సైనికదళ్, సమతా ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ పరిధిలోని సిక్కువాడలోని పేద పిల్లల మధ్య కేక్‌కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.అంతకుముందు గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో దుర్గం నగేష్, సాయి, శ్రీకాంత్, సురేష్, రఘు, యువరాజు,మహేష్ తదితరులు బ్లడ్ డొనేషన్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమకు ఆదర్శమని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో ప్రతి ఒక్కరికి కూడు..గుడ్డ.. విద్య.. వైద్యం మొదలైన సదుపాయాలు అందేలా ఎంతగానో కృషి చేస్తున్నారు.దుర్గం నగేష్ ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో భార్యా పిల్లలతో సుఖసంతోషాలతో పది కాలాలపాటు చల్లంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, సమత గ్రంథాలయ నిర్వచనాలు దుర్గం ప్రమీల, సింగర్ కామెర పద్మ, సమత సైనికదళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి సంతోష్, చందనగిరి శివప్రసాద్, గన్న మహేష్ ,రామచందర్, గోదావరిఖని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి సంపత్, సిబ్బంది రాజు,వందన,లలిత తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కుల సాధనకై గిరిజనులు ఐక్యంగా పోరాడాలి

### గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్



గాంధారి ఆగస్టు 9 (జనం సాక్షి) తెలంగాణ గిరిజన సంఘ ఆధ్వర్యంలో ప్రపంచ గిరిజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించార.. గాంధారి మండల కేంద్రంలో గిరిజన నాయకులు పాల్గొని నినాదాలు చేశారు. ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజన హక్కులను కాలరాస్తున్నాయని నేపథ్యంలో ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా మన హక్కులను కాపాడుకోవాలని దాని కోసం ఎంత కాయకైనా పోరాటం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిచ్చిందని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం గిరిజన హక్కులను ఒక్కొక్కటి గిరిజనులచే దూరం చేస్తుందని అన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయటంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు ఆదాని అంబానీ కట్టబెట్టడం కోసం గిరిజనులను అటవీలా నుంచి వెళ్ళగొట్టే కుట్ర జరుగుతుందన్నారు. పూలుల పేరుతో అక్కడ గిరిజనులకు ఊర్లకు ఊర్లు ఖాళీ చేయిస్తుందని అన్నారు. కామారెడ్డి చుట్టుముట్టు ప్రాంతంలో వేల ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్న మొత్తానికి దొరల దగ్గరికి వెళ్ళినాయని వాటిని గుంజుకోవడం కోసం గిరిజనులంతా ఐక్యమత్యం కావాలని పిలుపునిచ్చారు రాబోయే సంవత్సరం మొత్తం పోరాటాల కాలమేనని జరిగే భూ పోరాటంలో కూలి నాలి చేసెటోలంతా భూమి కోసం పోరాడాలని తమ హక్కులు కోసం నిరంతరం పోరాటంలోకి కలిసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరాం నాయక్, బలరాం నాయక్, సౌమ్యా నాయక్, శంకర్ నాయక్, సంతోష్ నాయక్, వసంత్ నాయక్, కిషన్ నాయక్, గణేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్తలకు రాఖీ కట్టిన బీజేపీ కందుల సంధ్యారాణి



గోదావరిఖని, జనంసాక్షి:భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని బీజేపీ కార్యకర్తలతో కలిసి పండుగను ఘనంగాజరుపుకు న్నారు. .రామగుండం పరిధిలోని వివిధ ప్రాంతాలలోని బిజేపి కార్యకర్తల ఇంటికి వెళ్లి వారి చేతులను రాఖీలతో అలంకరించి, సోదరభావాన్ని ప్రతిబింబించేలా రాఖీ వేడుకలని నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి భారతీయ సంప్రదాయాలకు గుర్తుగా నిలిచే పండుగ అన్నారు.సోదరి సోదరున్ని కాపాడాలని రాఖీ కడుతుంద న్నారు.అన్నాతమ్ముల మధ్య ప్రేమ, గౌరవం, బాధ్యతలు వంటి మౌలిక విలువలను నేటితరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముసుకుల భాస్కర్‌రెడ్డి, బొడ్డుపల్లి రంజిత్‌కుమార్, పల్లె వంశీ,మామిడి మణికంఠ, బులియన్ ప్రణయ్‌కుమార్, సాగర్ల తేజ,పూసల మహేష్,బంగారు అఖిల్, క్రాంతికుమార్,మామిడి విష్ణు, దాసరి మనీష్, తరుణ్, రాము, బాలు, సిలారపు కళ్యాణ్, రాజు, బీజేపీ స్థానిక నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, యువజన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిడుగుపడి కాలిబూడిదైన తాటిచెట్టు

### ఇంటి యజమానులకు తప్పిన ప్రమాదం



రామగుండం, జనంసాక్షి:అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామంలో శుక్రవారం రాత్రి వర్షం కురిసిన అనంతరం గ్రామంలోని పల్లె లక్ష్మి-శంకరయ్య ఇంటిపక్కన ప్రహరీగోడకు అనుకుని ఉన్న తాటిచెట్టుపై పిడుగు పడటంతో పూర్తిగా మంటలో కాలిదగ్ధమైంది.కాగా ఉరుముతోపాటు ఒక్కసారి భారీ శబ్దంతో మెరుస్తూ తాటి చెట్టుపై పిడుగు వేయటంతో సమీప గృహాలవారు ఏంజరిగిందో తెలియక భయాందోళనకు గురయ్యారు. భారీ శబ్దానికి చెవులు కొంతసేపు వినపడలేదని తెలిపారు.కాగా గ్రామంలో నివాసాలను ఆనుకుని ఉన్న ప్రమాధాకర చెట్లను అధికారులు తొలగించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## కోలేటి దామోదర్‌కు రాఖీ కడుతున్న మనవరాలు



గోదావరిఖని, జనంసాక్షి:మాజీ తెలం గాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌కు ఈ సంవత్సరం రాఖీ పండుగ చాలా ప్రత్యేకం.రాఖీపౌర్ణమి సందర్భంగా అమెరికా నుంచి ప్రత్యేకంగా వచ్చిన ఆయన మనవరాలు భువి తనతాతకు రాఖీ కట్టారు .విదేశాల్లో ఉన్న మనవ రాలు స్వయంగా వచ్చి రాఖీ కట్టడంతో దామోదర్ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యుల మధ్య ఈ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

# టీజీఎస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో రాఖి పండగ సంబరాలు



కోరుట్ల, ఆగస్టు 9(జనం సాక్షి) కోరుట్ల పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ బాయ్స్ లో పవిత్ర రక్షాబంధన్ సందర్భంగా పురస్కరించుకొని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు వారి తోబుట్టులతో స్కూల్ కి చేరుకొని చిన్నారులు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకొని రక్షాబంధన్ పండుగను జరుపుకున్నారు, రక్షాబంధన్ సందర్భంగా తమకు స్కూల్ యాజమాన్యం ఆవరణలోనికి పర్మిషన్ ఇచ్చి పండగను సంతోషంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసి సహకరించినందుకు స్కూల్ యాజమాన్యానికి విద్యార్థులు అలాగే తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్, రొంపికుంట సబ్ స్టేషన్ లలో నెలవారి మరమత్తుల కారణంగా ఆదివారం ఉదయం 9 గంటల నుండి 11:00 గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహక రించాలని కమాన్ పూర్ విద్యుత్ శాఖ ఏఈ అశోక్ ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలిపారు.

## రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

### సిపిఎంఎల్ మాస్ లైన్ నాయకులు సారా సురేష్



**కమ్మర్పల్లి09ఆగష్టు(జనంసాక్షి)**విద్య వైద్యం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రజలకు ఉచితంగా అందజేయాలని సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు సారా సురేష్,జి. కిషన్ కోరారు.శనివారం రోజున సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్లో విద్యా,వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.విద్యా , వైద్యరంగాన్నీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నటువంటి సమయంలో దేశంలోని ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు ఈ ప్రజా వ్యతిరేక విధానాన్ని వ్యతిరేకించే దిశగా అందరం ఈ నెల 10,20,25వ తేదీలలో ఆర్మూర్ లోని కుమార్ నారాయణ భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనాలని కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో విదేశీ పెట్టుబడులకు వైద్యరంగంలో బహుళజాతి వ్యాపార వర్గాలకు పెద్దపీట వేస్తున్నాయని ప్రజల రక్త మాంసాలతో వ్యాపారం చేయాలని చూస్తున్నారని అన్నారు.సంక్షేమ రాజ్యమని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు ప్రజల కనీస అవసరాల పట్ల నిర్లక్ష్యం వాయిస్తున్నారని విద్యని అంగట్లో సరుకుగా మార్చేశారని దీనికి వ్యతిరేకంగా ఐక్య ఆందోళన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.కావున రౌండ్ టేబుల్ సమావేశనికి అన్ని ప్రజాసంఘాలు అన్ని పార్టీల నాయకులు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బి.అశోక్ ఎం. సత్తెక్క పాల్గొన్నారు.

## నేతన్న లకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 9 (జనంసాక్షి).** నేతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వం ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నూలుపౌర్ణమి సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం నిర్వహించిన మార్కండేయ శోభయాత్ర కోసం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. పట్టణ పురవీధులలో మార్కండేయ శోభాయాత్ర నిర్వహించారు. పాత బస్టాండ్ లోని నేతన్న విగ్రహానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూలమాలు వేశారు. శోభరాత్రలో నాయకులను ప్రజలను పలకరిస్తూ ఆది శ్రీనివాస్ సందడి చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, పద్మశాలి సంఘ నాయకులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు రాఖీ లు కట్టిన మంథని సోదరీమణులు



**మంథని, (జనంసాక్షి) :** రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి మంథని నియోజకవర్గ సోదరీమణులతో పాటు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు లు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా, అన్నింట విజయాలతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## మండల పార్టీ అధ్యక్షునికి ఘన సన్మానం

**మంథని, (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా నియమితులైన సయ్యద్ అన్వర్ తో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ గా నియమితులైన అబ్దుల్ రఫీక్, దాసరి గట్టయ్య లను కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపాక శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలతో శాలువా తో సన్మానించారు.



## సింగరేణి వాస్తవలాభాలను ప్రకటించాలి



**గోదావరిఖని, జనంసాక్షి:**సింగరేణి రామగుండం ఏరియా-1 జీడీకే.2ఏ గని ఆవరణలో సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) రక్షాబంధన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ సంస్థపరంగా 2024-2025 ఆర్థిక సంవత్సరం ముగిసిందని, ఇప్పటి వరకు వాస్తవలాభాలను ప్రకటించని యాజమాన్యం వాస్తవలాభాలు,జాప్యం లేకుండా వెంటనే ప్రకటించి 40శాతం వాటాను పంపిణీ చేయటానికి ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24 70.12 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేస్తే 37వేల కోట్ల బిజినెస్ జరిగిందని రూ.2222 కోట్ల లాభాలు వచ్చాయని దానిలో 33శాతం అంటే 796.18 కోట్ల రూపాయలను గత సంవత్సరం చెల్లించడం జరిగిందని తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరం కార్మికులు కష్టపడి రికార్డ్ స్థాయిలో 70.12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించారని,రూ 40వేల కోట్ల వ్యాపారం జరిగిందని,గత సంవత్సరం పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రికార్డ్ స్థాయిలో ఉత్పత్తి సాధించిన కార్మికుల కోసం ఈసారి లాభాల వాటా 40శాతం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఇచ్చిన లాభాల వాట వివరాలు:2015-2016: 23శాతం ,2016-2017: 25శాతం,2017-2018: 27శాతం, 2018-2019:28శాతం,2019-2020:28శాతం, 2020-2021: 29శాతం, 2021-2022: 30శాతం, 2022-2023: 32శాతం ,2023-2024: 33శాతం త్వరితగతిన పూర్తి చేసి ఆగస్టు మాసంలో చెల్లించారని సత్తయ్య గుర్తు చేశారు.సమావేశంలో పిట్ కార్యదర్శి తాట్ల లక్ష్మయ్య, జాయింట్ సెక్రెటరీ సంగాని సాంబయ్య, చీకట్ల మల్లేశం ,కుమ్మరి నాగేష్, ఆరెల్లి శ్రీకాంత్,చల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ బోర్డు దరఖాస్తుదారులకు ఉద్యోగాలు ఇవ్వాలి

### అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

### ఐఎఫ్‌టీయూ నేత సాధనేని



**గోదావరిఖని, జనంసాక్షి:**సింగరేణి సంస్థలో సుదీర్ఘకాలం ఉద్యోగం చేసి..అనారోగ్యాలకు గురైన వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని..ఈ విషయంలో మెడికల్ బోర్డు చేసిన వారసులకు ఉద్యోగాలు ఇవ్వకుండా తిరిగి కొందరిని ఉద్యోగాలకు ఫిట్ చేయడం..తప్పుడు పద్ధతులకు తోడ్పడుతుందని,సింగరేణిలో అనేక రకాలైన రోగాల వల్ల డ్యూటీ చేయలేక ఉద్యోగ విరమణకు దరఖాస్తు చేసిన వారసులకు కారుణ్య నియామక ఉద్యోగాలు కల్పించాలని గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.బోర్డు ద్వారా అన్‌ఫిట్ చేస్తామని పైరవీకారులు కొందరు కార్మికులను మభ్యపెట్టి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్న విషయాలు అనేకం బహిరంగమైనందున వాటిపై సమగ్రమైన విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.అంతేకానీ విధులు నిర్వహించ లేని, రోగాల బారినపడిన కార్మికులను ఫిట్ చేసి డ్యూటీ చేయాలని కార్మిక వ్యతిరేకమైనదని ఆయన అన్నారు.గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ఆఫీస్ బైరస్ సమావేశం కార్యనిర్వాహక అధ్యక్షులు ఐ.కృష్ణ అధ్యక్షతన శనివారం కొత్తగూడెం ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశంలో సాదినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గుండె జబ్బులు,లివర్, మోకాళ్ళ నొప్పులు, కిడ్నీ, పక్షవాతం తదితర 32 రకాలైన జబ్బులతో విధులు నిర్వహించ లేనిపరిస్థితుల్లోకార్మికులుతమ ఉద్యోగాన్ని వదులుకోవడానికి దరఖాస్తులు చేసుకున్నారని ఈ విషయంలో బోర్డు సకాలంలో నిర్ణయం తీసుకొనికారుణ్య ఉద్యోగాలునియామకంచేయక పోవడం యాజమాన్యం వైఫల్యం అన్నారు.దీనికి కార్మికులను బలి చేయడం సరికాదని ఆయన అన్నారు. బోర్డు ముందు పెండింగ్‌లో ఉన్న కార్మికులందరికీ కారుణ్య నియామక ఉద్యోగాలు ఇవ్వా లని ఆయన డిమాండ్ చేశారు.కార్మికులను కుదించాలనే కుట్రతో యాజమాన్యంముందుగా తీవ్ర అనారోగ్యం కారణంగా ఉద్యోగం నుండి వైదొలిగిన కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇవ్వక పోవడం కార్మిక వ్యతిరేకమైనది, చట్టవ్యతిరేకమైనదని ఆయన స్పష్టం చేశారు.ఉద్యోగ విరమణకు దరఖాస్తు చేసుకున్న కార్మికుల వారసులకువెంటనేఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.లేని యెడల సింగరేణి వ్యాప్తంగా కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారువార్షిక లాభాలు వెంటనే ప్రకటించాలి.2024- 25 వార్షిక సంవత్సరం పూర్తయి 5నెలల అవుతున్నా సింగరేణి యాజమాన్యం లాభాలను ప్రకటించకపోవడం అన్యాయమైనదని కంప్యూటర్ యుగంలో సింగరేణి యాజమా న్యం నిర్లక్ష్యం వహించడం సరికాదని వెంటనే లాభాలు ప్రకటించి దానిపై 40శాతం బోనసు గని కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.లాభాల బోనసులో కాంట్రాక్టు కార్మికులకు 15శాతం బోనసు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఎన్నికల సందర్భంగా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు తమ ఎన్నికల ప్రణాళిక ఇచ్చిన హామీలు ముఖ్యంగా సొంత ఇంటి పథకాన్ని,ఆదాయపన్ను రద్దును అమలు చేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సమావేశంలో జి.ఎల్.బి.కె.ఎస్. జనరల్ సెక్రెటరీ జే.సీతారామయ్య నాయకులు కాపు కృష్ణ ఎం.సిద్దయ్య,తొట్ల రాయమల్లు, బందు అశోక్, ఏ.వెంకన్న, ఎండి.రాసుద్దీన్, గౌని నాగేశ్వరరావు, కొండపల్లి శ్రీనివాస్, ఎన్.సంజీవ్, ఐ.రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం లో టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 (జనం సాక్షి)**ఈ రోజు క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం సందర్భంగా గాంధీభవన్ లో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హాజరై జెండావిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు , రాష్టం రవాణా మరియూ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, మాజీ పీసీసీ అధ్యక్షులు వి.హన్మంత్ రావు,టీపీసీసీ గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి హాజరై మాట్లాడారు. భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో క్విట్ ఇండియా ఉద్యమం ఒక ముఖ్యమైన మైలురాయి అన్నారు. మహాత్మా గాంధీ గారు 1942 ఆగస్టు 8 న ఈ ఉద్యమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. బ్రిటీష్ వారు భారతదేశాన్ని వీడి వెళ్లాలని ఈ ఉద్యమం చేసినట్లు తెలిపారు. ఈ ఉద్యమం విజయమో, వీరస్వర్గమో అనే నినాదాన్ని ప్రజలకు అందించిందని,భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో ఈ ఉద్యమం కీలక పాత్ర పోషించిందన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం జాతీయోద్యమాన్ని తీవ్రతరం చేసిందని. దీని ఫలితంగా 5 సంవత్సరాలలో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు.గాంధీజీ ఈ ఉద్యమాన్ని 1942 ఆగస్టు 8న బొంబాయిలోని గోవాలియా ట్యాంక్ మైదానంలో ప్రారంభించారు. బ్రిటీష్ పాలనను వెంటనే ముగించాలని మరియు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తీర్మానం చేసింది. ఈ ఉద్యమం భారతదేశంలో బ్రిటీష్ పాలనను తీవ్రంగా దెబ్బతీసి, స్వాతంత్ర్యం భారతదేశ గుమ్మంలోకి తీసుకువచ్చింది. తెలిపారు. ఈ కార్యక్రమంలో, కామారెడ్డి తాజా మాజీ కౌన్సిలర్, పంపరి లత శ్రీనివాస్ పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక ఘట్టం

# క్విట్ ఇండియా ఉద్యమం

- ఘనంగా క్విట్ ఇండియా దినోత్సవం
- నగర కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జండా ఆవిష్కరించిన నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 09 (జనంసాక్షి) :**
స్వాతంత్య సంగ్రామంలో కీలక ఘట్టం క్విట్ ఇండియా ఉద్యమం అని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆనాడు రెండవ ప్రపంచ యుద్ధంలో భారతదేశాన్ని ఉపయోగించుకోవాలని బ్రిటన్ భావించిందని భారత దేశానికి స్వాతంత్ర్యం ఇస్తేనే యుద్ధానికి మద్దతు ఇవ్వాలని భారతీయులు భావించారని ఇందుకు బ్రిటన్ అంగీకరించలేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. భారతీయులను ఒప్పించి యుద్ధంలో దించుటకు సర్ స్రాఫర్డ్ క్రిప్స్ అనే మంత్రిని బ్రిటన్ భారత్ కు పంపించడం జరిగిందని గవర్నర్ జనరల్ కౌన్సిల్ లో రక్షణ సభ్యునిగా భారతీయుడ్ని నియమించాలనే భారత్ ప్రతిపాదనను బ్రిటన్ అంగీకరించక పోవడం వల్ల దౌత్యం విఫలమైందని 1942 ఆగష్టు 8న బొంబాయిలోని వార్ధాలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై బ్రిటిష్ పాలన అంతమవ్వాలని క్విట్ ఇండియా తీర్మానం ఆమోదించడం జరిగిందని నరేందర్ రెడ్డి అన్నారు. ఆగష్టు 9న ఎన్నో నిర్బంధాల మధ్య క్విట్ ఇండియా ఉద్యమం విజయవంతం అయిందని కానీ ఎందరో ఉద్యమకారులు అమరులయ్యారని మరెందరినో జైళ్ళల్లో బంధింపబడ్డారని నరేందర్ రెడ్డి గుర్తు చేశారు. ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమం మొత్తం గాంధీ, నెహ్రూ తో పాటు ఎందరో మహానుభావులు కాంగ్రెస్ జండా పట్టుకొని పోరాటం చేశారని అటువంటి కాంగ్రెస్ పార్టీ జండా మోయడాన్ని నిరంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా గర్వపడుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, రవీందర్ గౌడ్, మేరాజ్, అష్రఫ్, సుదర్శన్, షబానా మహమ్మద్, ముల్కల కవిత, జ్యోతిరెడ్డి, మాసూమ్ ఖాన్, యనమల మంజుల, హసీనా, సాయిరాం, బషీర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.





# సిరిసిల్ల సాహితీవేత్తలకు అరుదైన గౌరవం..

## బుక్ బ్రహ్మ దక్షిణ భారత సాహిత్యోత్సవంలో లో డాక్టర్ పత్తిపాక, పెద్దింటి

**రాజన్న సిరిసిల్ల బ్యూరో ఆగస్టు 9 (జనంసాక్షి).**
రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన సాహితీవేత్తలకు అరుదైన అవకాశం లభించింది. బుక్ బ్రహ్మ సాహిత్యంలో భాగంగా ఆగస్టు 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు బెంగుళూర్ లో నిర్వహించిన కార్యక్రమాలకు సిరిసిల్లకు చెందిన సాహితీవేత్తలు డాక్టర్ పత్తిపాక మోహన్, పెద్దింటి అశోక్ కుమార్ లు హాజరయ్యారు. "ప్రాంతీయ అస్తిత్వం" సదస్సులో తెలంగాణ భాష అస్తిత్వం అచేతనులు " అంశంపై పెద్దింటి అశోక్ కుమార్ ప్రసంగించారు. "బాల సాహిత్యం రచన కళ" సదస్సులో సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పత్తిపాక మోహన్ పాల్గొన్నారు. సిరిసిల్ల ప్రాంతం నుంచి ఎదిగిన సాహితి వ్యక్తులకు ప్రత్యేకంగా జాతీయస్థాయిలో నిర్వహించి సదస్సులలో ప్రసంగించే అవకాశం రావడం పట్ల సిరిసిల్ల సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రెండు దశాబ్దాల కల నెరవేరేనా?

జూన్ లో ఫలితాలు విడుదల చేసి నవంబర్ 2005 లో నియామకాలు చేశారు. కేవలం పరిపాలనాపరమైన కారణాలతో నియామక ఉత్తర్వులు ఆలస్యంగా జారీచేశారని ఆరోపించారు. అలాంటప్పుడు వీరికి సెప్టెంబర్ 2004లో వచ్చిన నూతన పించన్ విధానాన్ని ఎలా వర్తింపజేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ పథకం వర్తింపజేయాలని తీర్పునిచ్చింది. 2005 నుంచి జరుగుతున్న డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల పోరాటానికి సరిగ్గా 20ఏళ్ల తర్వాత ఫలితం దక్కడంతో ఉపాధ్యాయుల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. 2003 డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ప్రక్రియ అంతా పూర్తియినప్పటికి అప్పటి ప్రభుత్వము నియామక ఉత్తర్వులు ఆలస్యంగా ఇచ్చింది. ఇరవై ఏళ్లుగా పోరాటం చేస్తున్నాం. ఇలాంటి ప్రత్యేక సందర్భాలు కలిగిన ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ పెన్షన్,ప్రజా సంక్షేమ శాఖ 2020 ఫిబ్రవరి 17, న విడుదల చేసిన 57/4,57/5 ప్రకారం మరియు హై కోర్ట్ తీర్పు ను అనుసరించి 2003 డీఎస్సీ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు పాతపెన్షన్ వర్తింపజేయాలని కేంద్ర ప్రభుత్వం కూడా చెప్పిందనీ, ఇప్పటికైన తెలంగాణ ప్రభుత్వం తాత్సారం చేయకుండా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు హైకోర్టు తీర్పును అనుసరించి పాత పెన్షన్ వర్తింపజేయాలని,జిల్లా అధ్యక్షులు కొక్కుల శ్రీకాంత్ తెలియజేశారు. హైకోర్టు తీర్పు ఆధారంగా పాత పెన్షన్ ను అమలు చేయాలని,కేంద్రప్రభుత్వం 57/4,57/5 మెమోలను దేశం లో 15 రాష్ట్రాలలో అమలుచేస్తున్నాయని,ఆ మెమో ల ఆధారంగా, హై కోర్ట్ తీర్పు ను అనుసరించి తక్షణమే తెలంగాణ లో 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కొట్టూరు దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా బాధ్యులు విజయ్ వర్ధన్, మండల బాధ్యులు గిరి, అనిల్, రాము, శ్రీను, నరేష్, ఎల్లగౌడ్, దుర్గయ్య,శ్రీధర్, ప్రదీప్, లతో పాటు 35మంది ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# ఆదివాసుల హక్కుల కొరకై పోరాడాలి : పోడు భూములకు పట్టాలి ఇవ్వాలి

- లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి
- అటెండర్ నుండి ఐఏఎస్ వరకు ఆదివాసీలకే ప్రాధాన్యత ఇవ్వాలి
- ఆదివాసీ నాయకపోడ్ జిల్లా ఉపాధ్యక్షులు బంక శ్రీనివాస్



**ఇబ్రహీంపట్నం , ఆగస్టు 9 ,(జనంసాక్షి)**
నేడు ఆదివాసులు నాగరిక సమాజంలో ఇమడలేక తమ మనుగడ కోసం అస్థిత్వం కోసం అల్లాడిపోతూన్నారు. వీరికి వెనుకబాటు తనానికి ఇతరత్రా గిరిజన జాతులను ప్రభుత్వం షెడ్యూల్ ట్రైబ్స్( ఎస్టి) జాబితాను చేర్చడంతో నిజమైన ఆదివాసులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివాసులు అడవి తల్లి ముద్దుబిడ్డలు. పచ్చని చెట్లలో జీవిస్తూ , వన్యప్రాణులతో చెలిమి చేస్తూ , అడవుల్లో జీవిస్తారు. కానీ నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో, సమాజంలో ఇమడలేక పోతున్నారు. ప్రపంచ ఆదివాసీల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నాడు మండలంలోని ఎర్దండి గ్రామంలో కొమురం భీమ్ విగ్రహం వద్ద ఆదివాసీల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆదివాసీల జిల్లా ఉపాధ్యక్షులు బంక శ్రీనివాస్ పాల్గొని , కుమురం భీం విగ్రహానికి పూలమాల వేసి ఈ సందర్భంగా ఆదివాసుల గురించి మాట్లాడుతూ ఆదివాసీయులు వెనుకబడిన తెగకు చెందిన వారిని, ఏజెన్సీలో ఆదివాసీలను దోపిడీ చేస్తూ ఆదివాసీలపై పెత్తనం చెలాయిస్తున్న గిరిజనేతరులు నేడు ఆదివాసీల రిజర్వేషన్స్ కబ్జా చేయాలని కుట్రలు పన్నుతున్నారని , లంబాడీలను తమ జాబితాను చేర్చడం వల్ల ఆదివాసీలకు పెద్ద ఎత్తున నష్టం కలుగుతుందని , ఉద్యోగ నియామకాల్లో తమకు అన్యాయం జరుగు తుందని అన్నారు.
ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొల గించాలని, ఐటిడిఎలో అటెండరు నుండి ఐఎయస్ వరకు ఆదివాసీలనే నియ మించాలని , ఏజెన్సీలో ఆది వాసీలు సాగు చేస్తున్న పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని , అలాగే ఏజెన్సీలో గిరిజనేతరుల పట్టాలు రద్దు చేయాలని డిమాండు చేశారు. ఆదివాసుల సంక్షేమం కొరకు వివిధ పథకాలు ప్రవేశపెట్టాలని , సామాజికంగా రాజకీయ ఎదుగుదలకు అవకాశాలు ఇవ్వాలని, సర్పంచ్ స్థానిక సంస్థల ఎన్నికలలో ఆదివాసి లకు ఎక్కువ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి డి సి అధ్యక్షులు దాసరి చిన్న రాజన్న , గుజ్జుల శ్రీనివాస్, నలిమెల శ్రీనివాస్, రమణ , సంఘం అధ్యక్షులు బంక శ్రీకాంత్, సంఘ సభ్యులు సీమల శ్రీనివాస్ , సీమల గంగాధర్ , శంకర్ , తదితరులు పాల్గొన్నారు.